


VARTHAA SAKSHAMU  RNI.Title Code: APTEL/25/A5153

# వార్త సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

Editor : SAGINALA RAVI KUMAR

హైదరాబాద్, విజయవాడ  సంపుటి : 01  సంచిక : 43  సోమవారం 13 జూలై 2026  పేజీలు : 8  వెల : 2/-

## మద్యం సేవించి వాహనాల నడిపితే జరిమానా తప్పదు

-జాతీయ మెగా లోకాదళతులో 238 కేసులు పరిష్కారం

-శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు

-ఆత్మకూరు అర్బన్ పరిధిలో దాదాపు 8 లక్షలకు పైగా మద్యం బాబులకు జరిమానా

-రోడ్డు ప్రమాదాల నివారించే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోండి

-జిల్లా ఎస్పీ సునీల్ సోరాన్ ఐపీఎస్ ఆదేశాలతో ప్రతిరోజు వాహనాల తనిఖీలు

-ఆత్మకూరు ప్రజలకు పెండ్లి పోలీసు సేవలందించడమే ఆశయం

-ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ మహేశ్వర్ రెడ్డి

ఆత్మకూరు జులై 12 వార్త సాక్ష్యం

మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన కేసులు తప్పవని ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి ఆదివారం విలేకరులతో ప్రత్యేకించి మాట్లాడారు ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరన్ ఆదేశాలతో ఆత్మకూరు ప్రాంత ప్రజలకు విస్తృతంగా ఫ్రెండ్లీ పోలీస్ సేవలు అందిస్తున్నామని తెలియజేశారు అసాంఘిక శక్తులకు కొమ్ముకాస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు జాతీయ మెగా లోక దళత్ లో జరిగిన కేసుల రాజీ పరిష్కారంలో పోలీస్ శాఖ అధికారులు కీలకంగా పని చేయడం జరిగిందని అన్నారు ముఖ్యంగా వాహనాల తనిఖీలు, ఓపెన్ డ్రింకింగ్, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై దాదాపుగా 8 లక్షల పైగా ఆత్మకూరు చరిత్రలో మొట్టమొదటిసారిగా భారీ జరిమానా చెల్లించడం జరిగిందని అన్నారు ఓపెన్ డ్రింకింగ్ కేసులో మొత్తం 142, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న కేసులు 85, వీటితోపాటు మరో 11 కేసులలో రాజీ చేయడం జరిగిందని తెలిపారు ఐపీసీ సెక్షన్ కేసులు 13 మొత్తం కేసులలో రాజీ కేసులే అధికంగా జరిగాయి ఫ్రెండ్లీ పోలీస్ సేవల్ని అందిస్తూ, ఫిర్యాదుదారులను మర్యాదపూర్వకంగా గౌరవించడమే పోలీస్ శాఖ ఆశయమని అన్నారు ఆత్మకూరు ప్రాంతంలో మద్యం సేవించి వాహనాలు నడిపితే, తప్పనిసరిగా డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే భారీ జరిమానా తప్పదని అన్నారు సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడిపితే కేసులు నమోదు చేయక తప్పదని హెచ్చరించారు ముఖ్యంగా ప్రతి వాహనాదారుడు రోడ్డు ప్రమాదాలను నివారించే విధంగా వాహనాల నడపాలని సూచించారు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పట్టణంలో ఎక్కడబడితే అక్కడ వాహనాలను నిలుపుతే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు వీటితోపాటు అసాంఘిక శక్తులకు కొమ్ము కాసే అక్రమార్కులపై ప్రత్యేక నిఘా ఉంచి వారి కదలికలపై ఎప్పటికప్పుడు పోలీస్ శాఖ అధికారులు ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని తెలియజేశారు ముఖ్యంగా గ్రామీణ పట్టణ ప్రజలు చిన్న చిన్న విషయాలకు ఘర్షణ వాతావరణం లేకుండా పోలీసుల ద్వారా సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకునే విధంగా పోలీస్ సేవలు అందిస్తామని ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి విలేకరులకు తెలియజేశారు



## లడ్డు ప్రసాదాల విక్రయ కేంద్రని ఆకస్మిక తనిఖీ

-శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పో తుగుంట రమేష్ నాయుడు

శ్రీశైలం జులై 12 వార్త సాక్ష్యం



ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు ఆధ్వర్యంలో శ్రీశైల పుణ్యక్షేత్రంలో ఆదివారం లడ్డు ప్రసాదాల విక్రయ కేంద్రాన్ని ఆకస్మికశీగా తనిఖీ చేశారు. ముందుగా లడ్డు ప్రసాద విక్రయకేంద్రాలలో స్టాకు నమోదును పరిశీలించారు. లడ్డు ప్రసాద టికెట్టు జారీ విధానాన్ని పరిశీలించారు. అదేవిధంగా కౌంటరులోని అమ్మకాలతో నగదుతో సరిపోల్చి చూశారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు మాట్లాడుతూ శ్రీశైలం వచ్చే భక్తాదులకు నాణ్యత మైన లడ్డు పులిహోర ప్రసాదాల తయారీలో విధిగా ఎప్పటికప్పుడు శుచీశుభ్రతలను పాటిస్తుండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రసాదాలలో ఏ మాత్రం నాణ్యత తగ్గకుండా వుండేవిధంగా తయారీ ఉండాలన్నారు.అలాగే భక్తులు కోరినన్ని లడ్డుప్రసాదాలు ఇచ్చేందుకు ఎప్పటికప్పుడు అవసరమైన మేరకు లడ్డు ప్రసాదాలను సిద్ధంగా ఉంచుకోవా లన్నారు. ముఖ్యంగా శని,ఆది,సోమవారాలు, ప్రభుత్వపు సెలవురోజులు, పర్వదినాలలో భక్తులరద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. భక్తులరద్దీకనుగుణంగా అవసరమైన మేరకు ప్రసాదాల తయారీ ఉండాలన్నారు. ఇందుకు తగు ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. రోజువారీగా ప్రసాదాలను తగు ప్రణాళికాబద్ధంగా తయారు చేసుకోవాలన్నారు. ప్రసాదాల విక్రయకేంద్రాల క్యూలైన్లలో భక్తులు అధిక సమయం వేచి ఉండకుండా త్వరితగతిగా ప్రసాదాలను అందజేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు.అదేవిధంగా సిబ్బంది భక్తులతో మర్యాదగా మెలగాలన్నారు. తరువాత దేవస్థాన విభూతి విక్రయ కేంద్రాన్ని కూడా పరిశీలించారు. విక్రయ కేంద్రంలో స్టాకు రిజిస్టర్లను పరిశీలించి స్టాకు నమోదు, రోజువారీ విక్రయాలను పరిశీలించారు. కౌంటరులోని నగదును అమ్మకాలతో సరిపోల్చి చూశారు.

## శ్రీశైలం దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీశైలం జులై 12 వార్త సాక్ష్యం






శ్రీశైల దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలోవిజయ మాధవి సేవ సాంస్కృతి కళకాడమీ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆదివారం సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన చేసి భక్తాదులను అలరింప చేశారు .

ఈ కార్యక్రమములో వినాయక కౌత్వం, మూషికవాహన, శివ తాండవం, శంభో శివ శంభో, తదితర గీతాలకు జశ్విత, రుత్విక, లక్ష్మీ ప్రసన్న, హనుమంతు, పుష్ప, రాజేశ్వరి, లత తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు.స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు చేపట్టారు.

## ఈనెల 14న జరిగే ఫ్యాప్టో ధర్నాను విజయవంతం చేయండి







ఆత్మకూరు జులై 12 వార్త సాక్ష్యం

ఫ్యాప్టో రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పెండింగ్లో ఉన్న ఆర్థిక డిమాండ్ల సాధన కోసం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమైక్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన నంద్యాల జిల్లా కలెక్టరేట్ వద్ద చేపట్టిన ధర్నా, ర్యాలీ, లను జయప్రదం చేయాలని ఫ్యాప్టో తాలూకా కన్వీనర్ ఎం.ఎస్. ఉమ్మర్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఏపీటీఎఫ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సన్నాహక కార్యక్రమంలో ఉపాధ్యాయుల సమస్యలపై గోడపత్రికలను విడుదల చేశారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలైనా ఉద్యోగులకు ఉపాధ్యాయులకు ఎటువంటి ప్రయోజనము చేకూర్చలేదని, 12వ వేతన సవరణ కమిషన్ నియమించి, 30 శాతం మధ్యంతర భృతి ని ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న 5 డి ఏ లను విడుదల చేయాలని, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు కోసం విద్యాహక్కు చట్టాన్ని సవరణ కోసం కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు పై డిమాండ్ల సాధన కోసం ఫ్యాప్టో ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో చేపట్టిన ధర్నా, ర్యాలీ , పికెటింగ్ లను విజయవంతం చేయడానికి ప్రతి పాఠశాల నుండి 50 శాతం ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు,కె . అంబయ్య,కె . శ్రీనివాసులు,ఎం . జాకీర్ హుస్సేన్, బాలాజీ రావు, పి . శివప్రసాద్, విజయ్ కుమార్, ఎస్. ఇక్బాల్ బాషా, ఎస్. రాషద్ ,శివ శంకర్, వెంకటరమణ, జి . రామకృష్ణుడు,బి . శ్రీనివాసులు,పి.దాస్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశంలోనే పేరెన్నిక గల ఆసుపత్రి బసవతారకం ఇండో- అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి

- నంద్యాల జిల్లా ప్రజలకు ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలకు అంగీకరించిన హీరో బాలకృష్ణకు ప్రత్యేక ధన్యవాదములు.
- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

నంద్యాల జులై 12 వార్త సాక్ష్యం

భారతదేశంలోనే పేరెన్నిక గల ఆసుపత్రి హైదరాబాద్ లోని బసవతారకం ఇండో - అమెరికన్ కాన్సర్ ఆసుపత్రి అని, నంద్యాల జిల్లా ప్రజలకు ఉచితంగా క్యాన్సర్ పరీక్షలకు అంగీకరించిన సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణకు మా జిల్లా ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఆదివారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం, పగిడ్యాల మండలం నెహ్రూ నగర్ గ్రామంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక చొరవతో హైదరాబాద్ బసవతారకం ఇండో - అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి, రాయలసీమ ఫౌండేషన్ సహకారంతో ఒక పరీక్షకు రూ. 15 వేల విలువగల ఉచిత క్యాన్సర్ పరీక్షల మహా మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ ఉచిత మెగా క్యాన్సర్ వైద్య శిబిరం ప్రారంభ సభలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఇటీవల తాను విజయవాడకు వెళ్లిన సందర్భంగా లో తెలుగు ప్రజల అభిమాని, హిందూపురం ఎమ్మెల్యే, హీరో బాలకృష్ణ ఎదురు పడగా సార్ మా నంద్యాల జిల్లాలో క్యాన్సర్ రోగ బాధితులు అధికం అని చెప్పగా వెంటనే స్పందించిన హీరో బాలకృష్ణ ప్రత్యేకంగా ఉచితంగా క్యాన్సర్ వైద్య పరీక్షలు చేయిద్దామని తెలిపి అందుకు అవరమైన వైద్య బృందం, విలువైన పరీక్షల ఆధునిక యంత్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మా నంద్యాల జిల్లా ప్రజల తరుపున హీరో బాలకృష్ణ కు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. నెహ్రూనగర్ లో మొదటి వైద్య శిబిరం ఏర్పాటుకు కారణం నెహ్రూ నగర్ మాజీ గ్రామ సర్పంచ్, టీడీపీ సీనియర్ నాయకులు, హీరో బాలకృష్ణ వీరాభిమాని కట్టుబడి శ్రీనివాస నాయుడు అని, ఆయన పెళ్లి వేడుక కన్నా హీరో బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకుంటారని, అందువల్లే ఇక్కడ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి, ఈ చుట్టు ప్రక్కన పది గ్రామాల వారికి వైద్య సేవలు అందిస్తున్నామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంకు వేలాదిగా తరలివచ్చిన వివిధ గ్రామాల ప్రజలకు, వైద్య సేవలు అందించేందుకు వచ్చిన హైదరాబాద్ బసవతారకం ఇండో - అమెరికన్ వైద్య బృందం, సిబ్బంది, స్థానిక వైద్య బృందం, వాలంటీర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నాగేశ్వరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, నందికొట్కూరు హీరో బాలకృష్ణ అసోసియేషన్ అధ్యక్షులు తిమ్మారెడ్డి, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ మెంబర్ కురువ రమేష్, టీడీపీ నాయకులు వెంకటేశ్వరశర్మ, బంగారు



రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి




ఉచిత వైద్య శిబిరంలో ప్రసంగిస్తున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

వార్త సాక్ష్యం
సోమవారం 13 జూలై 2026

# శ్రీశైల క్షేత్ర పవిత్రతను కాపాడేందుకు చర్యలు

శ్రీశైలం జులై 12 వార్త సాక్ష్యం

శ్రీశైల క్షేత్ర పవిత్రతను కాపాడేందుకు మరిన్ని పకడ్బందీ చర్యలను చేపడుతున్నట్లు ధర్మకర్తల మండలి శ పోతుగుంట రమేష్ నాయుడు, కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు సంయుక్తంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులకు తగిన వసతి , దర్శనం ఏర్పాట్లు , ప్రణాళికా బద్ధంగా క్యూ లైన్ల నిర్వహణ, మంచినీటి సరఫరా, అన్నప్రసాద వితరణ మొదలైన మౌలిక సదుపాయాలతో పాటు క్షేత్రశీలో మరింత ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవటం జరుగుతోందన్నారు. ఇటీవల శ్రీశైలంలోని యాంఫీథియేటర్ వద్ద మద్యం సీసాలు కనపడిన విషయం దేవస్థానం దృష్టికి వచ్చిందన్నారు. ఉత్సవ సమయాల్లో అనగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు, ఉగాది ఉత్సవాలు మొదలైన సమయాలలో మాత్రమే యాంఫీథియేటర్ వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. సాధారణ రోజుల్లో యాంఫీథియేటర్ నందు ఎటువంటి కార్యక్రమాలను నిర్వహించటశీ లేదన్నారు. దీన్ని ఆసరాగా తీసుకొని జనసంచారం లేని రాత్రి వేళలలో కొందరు వ్యక్తులు యాంఫీథియేటర్ వద్ద ఇలాంటి నిషిద్ధ కార్యక్రమాలకు పాల్పడటం జరిగిందన్నారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా దేవస్థాన భద్రతా సిబ్బంది పెట్రోలింగ్ విధులను కూడా నిర్వహించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా చాలాకాలం నుండి దేవస్థానం టోల్ గేట్ వద్ద దేవస్థాన భద్రతా సిబ్బంది వాహనాలను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. అయినప్పటికీ సామాజిక బాధ్యతను మరచిన కొందరు వ్యక్తులు క్షేత్ర పరిధిలో ఆవాంఛనీయ సంఘటనలకు పాల్పడడం మిక్కిలి శోచనీయం అన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతశీ కాకుండా వుండేందుకు మరిన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇటీవల పోలీసుశాఖ దేవస్థాన ఇటీవల దేవస్థానం అభ్యర్ధన మేరకు భద్రతా చర్యలకుగాను 40 మంది సిబ్బందితో కూడిన స్పెషల్ పోలీసు బృందాన్ని దేవస్థానానికి కేటాయించడం జరిగిందన్నారు. పోలీసు సిబ్బంది మరియు దేవస్థాన భద్రతా సిబ్బందితో సంయుక్తంగా టోల్ గేట్ వద్ద వాహనాలను మరింత క్షుణ్ణంగా తనిఖీ చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా క్షేత్ర పరిధిలో నిఘాను మరింతగా పెంచి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ ఇటీవల ఆలయ దక్షిణ శివ వీధిలో (మాడవీధిలో) ఒక వ్యక్తి దేవస్థానం వాకీ టాకీ ని తీసుకొని రీల్స్ చిత్రీకరించినట్లుగా దేవస్థానం దృష్టికి వచ్చిందన్నారు. అయితే గతంలో చిత్రీకరించిన ఈ బైటును ప్రస్తుతం సామాజిక మాధ్యమాలలో పోస్టు చేసినట్లుగా గుర్తించడం జరిగిందన్నారు. దీనిపై విచారణ జరుగుతోందన్నారు. ఇందుకు బాధ్యులైన వారిపై తగు కఠినచర్యలు తీసుకోవటం జరుగుతుశీదన్నారు. శ్రీశైల పవిత్రతను కాపాడటం కోసం, దేవస్థానం పలు ప్రత్యేక చర్యలను చచేప్పట్టనున్నదని తెలిపారు. దేవస్థాన నియమాలను ఉల్లఘించి క్షేత్ర పవిత్రతకు భంగం కలిగించే వారిపైన దేవదాయ చట్టం 30/1987 అనుసరించి చట్ట పరంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# పవన్ రెండో భుజానికి కూడా సమస్య ఉందని వైద్యులు చెప్పారు

## ముంబైలో చంద్రబాబు



ముంబై ఆసుపత్రిలో పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు
భుజానికి మూడున్నర గంటల పాటు ఆపరేషన్ జరిగిందని వెల్లడి
పవన్‌కు మూడు వారాల పూర్తి విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు
ప్రజల మధ్యలో ఉన్నప్పుడు ఒత్తిడి కారణంగానే పవన్‌కు గాయమైందని వెల్లడి

జులై 12 వార్త సాక్ష్యం

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ముంబైలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో భుజానికి విజయవంతంగా శస్త్రచికిత్స జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఆదివారం ఆయన ముంబై వెళ్లి ఆసుపత్రిలో పవన్ కల్యాణ్‌ను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పవన్ ఆరోగ్య పరిస్థితిని, వైద్యుల సూచనలను వివరించారు.

**అభిమానుల తాకిడి వల్లే సమస్య**

పవన్ కల్యాణ్ ఎప్పుడూ ప్రజల సేవలోనే ఉంటారని, వారి మధ్యకు వెళ్లినప్పుడు తనను తాను మరిచిపోతారని చంద్రబాబు అన్నారు. “పవన్ ఎక్కడికి వెళ్లినా పెద్ద సంఖ్యలో జనం వస్తారు. ఆ సమయంలో తోపులాట, ఒత్తిడి సర్వసాధారణం. ఈ ఒత్తిడి కారణంగానే ఆయన భుజానికి సమస్య వచ్చింది. ఇది ఈరోజు వచ్చింది కాదు, చాలా కాలంగా ఈ నొప్పితో బాధపడుతున్నారు. చివరకు ఇక్కడికి వచ్చి అత్యుత్తమ వైద్యుల చేత ఆపరేషన్ చేయించుకున్నారు. దాదాపు మూడున్నర గంటల పాటు ఈ ఆపరేషన్ జరిగింది” అని చంద్రబాబు తెలిపారు. ప్రస్తుతం పవన్ వేగంగా కోలుకుంటున్నారని, త్వరలోనే పూర్తి ఆరోగ్యవంతులవుతారనే విశ్వాసం ఉందని చెప్పారు. వైద్యుల సూచన మేరకు పవన్ కల్యాణ్‌కు మూడు వారాల పాటు పూర్తి విశ్రాంతి అవసరమని చంద్రబాబు పేర్కొన్నారు. ఆ తర్వాత ఫిజియోథెరపీ చేయించుకోవాల్సి ఉంటుందని వివరించారు. “పవన్ రెండో భుజానికి కూడా కొంచెం సమస్య ఉంది. దానికి ప్రస్తుతానికి ఫిజియోథెరపీ, వ్యాయామాలు చేయాలని వైద్యులు సూచించారు. ఆరు నెలల తర్వాత పరిస్థితిని సమీక్షించి, అవసరమైతే తదుపరి చర్యలు తీసుకుంటారు” అని చంద్రబాబు వెల్లడించారు.

**జాతీయ అంశాలపై స్పందన**

ఈ సందర్భంగా చంద్రబాబు పలు జాతీయ అంశాలపై కూడా మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రశంసల వర్షం కురిపించారు. “ప్రధాని మోదీ వల్ల ప్రపంచవ్యాప్తంగా భారతదేశ గౌరవం పెరిగింది. ఆయన కేవలం భారతదేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా గౌరవించబడే శక్తివంతమైన నాయకుడు. నేడు ప్రపంచ దేశాలన్నీ ఆర్థిక సమస్యలతో సతమతమవుతుంటే, భారతదేశం మాత్రం స్థిరంగా అధిక వృద్ధి రేటును సాధిస్తోంది. దీనికి కారణం మోదీ నాయకత్వమే. సరైన సమయంలో, సరైన ప్రదేశంలో, సరైన నాయకుడు ఉండటం వల్లే ఇది సాధ్యమవుతోంది. ఆయన నాయకత్వంలో 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందనే పూర్తి విశ్వాసం నాకుంది” అని చంద్రబాబు అన్నారు. వియత్నాం పడవ ప్రమాదంపై మాట్లాడుతూ.. అది చాలా దురదృష్టకరమైన సంఘటన అని, పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని తెలిపారు. ఇక ఉత్తరప్రదేశ్ లో అయోధ్య ఘటనపై మాట్లాడుతూ.. ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, విచారణ జరుగుతున్నందున కొంత సమయం వేచి చూడాలన్నారు. పశ్చిమ బెంగాల్‌లో యూసీసీ కమిటీ ఏర్పాటును స్వాగతిస్తూ.. ఒకప్పుడు ‘బెంగాల్ ఈరోజు ఆలోచించింది, దేశం రేపు ఆలోచిస్తుంది’ అనే వారని, మధ్యలో ఆగిపోయిన ఆలోచన ఇప్పుడు మళ్లీ మొదలైందని, బెంగాల్‌కు ఉజ్వల భవిష్యత్తు ఉందని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ గురించి అడిగిన ప్రశ్నకు, నాయకుల పనితీరును బట్టే ప్రజలు అంచనా వేస్తారని, సమస్యల్లో ఉన్న ప్రజలకు అండగా ఉన్నప్పుడే నాయకులకు విశ్వసనీయత లభిస్తుందని చంద్రబాబు పరోక్షంగా చురకలు అంటించారు. అనంతరం, పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన వైద్యుల నివేదికను చంద్రబాబు మీడియాకు అందించారు.

